# ఐకమత్యమే మహాబలం

ఒక రోజు పావురాల గుంపు కలిసి ఆహారం కోసం వెతుకుంటూ చాలాదూరం వెళ్లాయి.అవి అడవిలో కొన్ని ధాన్యం గింజలను చూసి అక్కడ వాలాయి.

కానీ వేటగాడు పన్నిన వలలో ఆ పావురాలన్నీ చిక్కుకున్నాయి.అవి ఆ వల నుండి బయటకు రాలేక భయపడిపోయాయి.అప్పుడు అక్కడే ఉన్న పావురం రాజు ఒక ఆలోచన చేసింది.

వేటగాడు వల దగ్గరకి రాసాగాడు.వెంటనే అన్ని పావురాలు కలిసి ఆ వలతో సహా పైకి ఎగిరాయి.

అవి కొంత దూరం వెళ్లి, తన ఎలుక మిత్రుడు ఉన్న ప్రదేశంలో ఆగాయి.ఆ ఎలుక తన పండ్లతో ఆ వలను కొరికివేసింది. అప్పుడు ఆ పావురాలన్నీ వల నుండి బయట పడ్డాయి.

**కథలోని నీతి:-**

ఐకమత్యమే మహాబలం

www.msbadi.com

LIVEWORKSHEETS